క్లుప్తంగా

జెడ్పీ డిప్యూటీ సీఈవోగా సాయన్న



నిజామాబాద్ రూరల్: జెడ్పీ డిప్యూటీ సీఈవోగా జి సాయన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయంలో పలువురు అధికారులు సాయన్న శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి: మెదక్ జిల్లాలో ఈ నెల 31వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి శ్రావణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి దరశథ్ శనివారం పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణ్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

బకాయిలు విడుదల చేయాలి

డిచ్‌పల్లి: గత మూడేళ్లగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ అమృతచారి శనివారం డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఎల్లప్పుడు విద్యార్థుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మోహన్, అనిల్, లెనిన్, నరేందర్, తారక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జనవరి 8న నిర్వహించే బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం గోడపత్రులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, సిరివేని సంతోష్ కుమార్, బుస్స ఆంజనేయులు, కరిపె రవీందర్, కొయ్యాడ శంకర్, దర్శనం దేవేందర్, చంద్రమోహన్, శ్రీలత, మురళి, బాలన్న, చంటి, మాధవ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

నిజామాబాద్ రూరల్: జిల్లాకు చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు తాళ్ల సచ్చిదానందం తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శనివారం ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఎన్నుకున్నారు. చేనేతల సమస్యల పరిష్కారానికి, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సచిదానందం పేర్కొన్నారు.

ఆరు సెల్‌ఫోన్లు అందజేత

ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగో టౌన్ పీఎస్ పరిధిలోని బాధితులకు ఆరు సెల్‌ఫోన్లను ఎస్సై శ్రీకాంత్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గా ఎస్సై మాట్లాడుతూ.. సెల్‌ఫోన్లు పోయిన బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని చెప్పారు. దీంతో పోయిన సెల్‌ఫోన్లు తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన సంతోష్, చంద్రకాంత్‌లకు పోయిన సెల్ ఫోన్లను ఎస్సై ఎల్ రామ్ శనివారం అందజేశారు. వారు తమ సెల్ ఫోన్లు పోయాయని పీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ యాప్ ద్వారా కనుగొని బాధితులకు అందించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆదర్శ పాఠశాల తనిఖీ

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఎంఈవో రాములు శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఉపాధ్యాయులు సెలవు పెట్టకుండా పాఠశాలకు గైర్హాజరు కావద్దని ఆదేశించారు. ఎంఈవో వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

పెద్దవాల్గోట్‌లో..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్‌లోని ప్రభు త్వ పాఠశాలను తహసీల్దార్ రవీందర్ రావు శనివా రం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, వంట స రుకులను, రికార్డులను పరిశీలించారు. భోజనంలో నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నారు.

డాక్టర్ విశాల్‌కు అవార్డు

నిజామాబాద్‌నాగారం: మద్యం, పొగాకు వినియోగ నిరోధం, డ్రగ్ డీఅడిక్షన్, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో అందిస్తున్న విశేషమైన సేవలకుగాను జిల్లా కేంద్రానికి ప్రముఖ న్యూరోసైకియాట్రిస్ట్, ప్రొఫెసర్ విశాల్ ప్రెసిడెంట్ అప్రీసియేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించిన ఐఎంఏ నేషనల్ కాన్ఫరెన్స్‌లో డాక్టర్ విశాల్‌కు ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు అసోకన్ చేతుల మీదుగా అవార్డును అందజేసి ప్రశంసాపత్రంతో సత్కరించారు.

రంగనాథ్‌కు సన్మానం

నిజామాబాద్ రూరల్: మిమిక్రీకి పర్యాయపదంగా నిలిచిన నేరేళ్ల వేణుమాధవ్ జయంతి పురస్కరించుకొని తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఇంద్రజాలికుడు మెజీషియన్ రంగనాథ్‌ని సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్, నాగరాజశర్మ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్‌సుబేదార్, చందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

- 90 రోజుల ప్రణాళిక అమలు చేయాలి
- ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేకాధికారి ఒడ్డెన్న

నిజామాబాద్‌అర్బన్/ డిచ్‌పల్లి: ఇంటర్ విద్యలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు 90 రోజుల ప్రత్యేక ప్రణాళికను తీసుకొచ్చిందని ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేకాధికారి ఒడ్డెన్న పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. అనంతరం అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య పర్యవేక్షణలో ప్రత్యేకాధికారులను నియమించిందని అన్నారు. చదువులో వెనుకబడిన, కళాశాలకు రెగ్యులర్‌గా రాని విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులతో పాటు వారిని అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులుగా తయారు చేసేందుకు 90 రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారని ఒడ్డెన్న తెలిపారు. అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు తమ వ్యక్తిగత ఫలితాలను మాత్రమే ఇప్పటివరకు చూసుకుంటున్నారని, దీనివల్ల గ్రూపు ఉత్తీర్ణత శాతం, కళాశాల ఉత్తీర్ణత శాతం తగ్గుతోందని అన్నారు. ఇకముందు తమ గ్రూపులకు సంబంధించిన ఇతర సబ్జెక్టుల అధ్యాపకులతో విద్య బోధనలో సమన్వయం చేసుకుంటూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. సమావేశాల్లో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

‘గొర్రెపాటి’ మృతి తీరని లోటు



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



మాట్లాడుతున్న మానవ హక్కులనేత బాలరాజు

నిజామాబాద్ సిటీ: ప్రముఖ హక్కుల ఉద్యమకారుడు, మానవ హక్కుల రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు మృతి హక్కుల ఉద్యమానికి తీరని లోటని సీపీఎం నాయకులు అన్నారు. శనివారం ఎల్లమ్మగుట్టలోని గొర్రెపాటి మాధవరావు నివాసంలో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.

ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు మరణం ప్రజా ఉద్యమాలకు, హక్కులకు తీరని నష్టమని మానవ హక్కుల వేదిక రాష్ట్రకార్యదర్శి వి బాలరాజు అన్నారు. శనివారం గొర్రెపాటి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొర్రెపాటి మాధవరావు మరణం హక్కుల ఉద్యమానికి, విప్లవ ఉద్యమానికి, సామాజిక ఉద్యమాలకు తీరనిలోలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోని మాధవరావు నివాసంలో ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

గాయనీ గాయకుల ఎంపిక



నిజామాబాద్ రూరల్: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 30న గాయనీ గాయకుల ఎంపిక ఉంటుందని నూరేండ్ల నాఊరు కళానేతలు అష్ట గంగాధర్ అన్నారు. కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రముఖ ప్రజాకవి, గాయకుడు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు గేయకావ్యం, ఓయమ్మ నా పల్లెసీమ కోసం గాయనీ గాయకుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9395314120, 8500612711 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో రెలారే గంగా, నరాల సుధాకర్, రాంపూర్ సాయి, సాయి లవోల, లక్క క్రాంతి, సవిత, దివ్య, మహేందర్, రమేశ్, సంతోష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన బాధితుడు పడిగెల బాలకిషన్‌కు అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఉమ్మాజి నరేశ్ రూ. పది వేల ఆర్థికసాయం అందజేశారు. బాలకిషన్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఖర్చుల నిమిత్తం నగదును నరేశ్ శనివారం అందించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ద్వారా ప్రభుత్వం నుంచి తగినసాయం అందేలా చూస్తానని నరేశ్ వారికి హామీ ఇచ్చారు.

నిబంధనలు మార్చడం సరికాదు

నిజామాబాద్ సిటీ: బాపూజీ వచనాలయం సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, సభ్యత్వ నియమ నిబంధనలు మార్చడం సరికాదని కోనేరు సాయికుమార్ మండిపడ్డారు. శనివారం నాందేవ్‌వాడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వచనాలయంలో నూతన సభ్యులకు ప్రవేశం లేకుండా ఎంట్రీఫీజును రూ.3700 పెంచారన్నారు. వచనాలయంలోని పుస్తక భాండాగారాన్ని పేద విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు.

హైదరాబాద్ తరలిన నాయకులు

సిరికొండ: మండలానికి చెందిన సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణులు హైదరాబాద్‌కు శనివారం తరలివెళ్లారు. రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఆ సభలో పాల్గొనడానికి వారు తరలివెళ్లారు. నాయకులు కారల్‌మార్క్స్, గంగాధర్, ఎల్లయ్య, గులాం హుస్సేన్ తదితరులు ఉన్నారు.

పసుపు సీజన్ ప్రారంభం



నిజామాబాద్ సిటీ: పసుపు సీజన్‌ను నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ప్రారంభించారు. శనివారం మార్కెట్ కమిటీలోని కిసాన్ మీటింగ్ హాల్‌లో వ్యాపారవర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ యార్డుకు రైతు లు ఎండిన పసుపు తీసుకొస్తే రూ.10 వేలకు తగ్గకుండా ధర ఇస్తామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ మల్లేశ్, సెక్రటరీ అపర్ణ, కమిటీ సభ్యులు లాబన్, శంకర్ దాస్, మధుసూదన్, కమల్ కిశోర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

డిచ్‌పల్లి: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా టీయూసీఐ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకుడు మురళి మాట్లాడుతూ.. కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు రెండు రోజులు టోకెన్ సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు రమేశ్, దుర్గ, రవి, ప్రభాకర్, పోశెట్టి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పాఠశాలలో నో బ్యాగ్ డే..

నిజామాబాద్ రూరల్: మోపాల్ సిర్పూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత లో కాస్ట్ నో కాస్ట్‌తో సంక్రాంతి పండుగ సందర్భంగా వినియోగించే గాలి పటాలను తయారు చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, ఉపాధ్యాయులు రాము, సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

నిజామాబాద్‌అర్బన్: సమస్యల పరిష్కారానికి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు శనివారం ట్రస్మా నాయకులు మద్దతు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర నాయకుడు జయసింహగౌడ్ డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో మండల, జిల్లా సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించండి

డిచ్‌పల్లి: బోధన్‌లోని ఎన్‌డీఎస్‌ఎల్ ఉద్యోగులకు లేఆఫ్ కాలానికి సంబంధించిన పెండింగ్ వేతనాలను ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని షుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం జిల్లాకు వచ్చిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే గ్రాట్యూటీ రాని వారికి ఇప్పించాలని కోరారు. కోదండరాంను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఇతరులు ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ

నిజామాబాద్‌నాగారం: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా, వర్ని రోడ్డులో ఉన్న హనుమాన్ ఆలయాల వద్ద యాచకులకు దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ.. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కరిపె రవీందర్, చెన్న రవీందర్, పి రాఘవేందర్, చింతల గంగాదాస్, ఇరుమల శివలింగం, అంకం రాజేందర్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన మేనిఫెస్టోలో విధంగా వ్యవసాయ కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ది వెంకట్రాములు అన్నారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వామపక్ష రైతు కూలీ, వ్యవసాయ కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు పెద్ది వెంకట్రాములు, పల్లపు వెంకటేశ్, వేల్పూర్ భూమన్న, సీహెచ్ సాయాగౌడ్, గంగన్న, కొండ గంగాధర్, సభ్యులు నల్వాల నరసయ్య, రైతు సంఘం నాయకులు ఎర్ర సాయిలు, జి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 1 నుంచి హమాలీల సమ్మె

నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్లకు వేతనాలు పెంచకపోవడంతో జనవరి 1 నుంచి సమ్మె నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య పేర్కొన్నారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, రాజన్న, నాగనాథ్, బాబర్, యూసుఫ్, మౌలానా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చక్రం గుడిలో ప్రవచనాలు

నిజామాబాద్ రూరల్: ధనుర్మాసం సందర్భంగా నగరంలోని బ్రహ్మపురి శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం(చక్రం గుడి)లో టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి అందించిన తిరుప్పావై పాశురాల ప్రవచన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

4న ఉమ్మడి జిల్లా స్థాయి సైన్స్ క్విజ్

ఖలీల్‌వాడి: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ డివిజన్ జిల్లా పాఠశాల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలు జనవరి4న నిర్వహించనున్నట్లు డీసీ సోమిరెడ్డి శనివారం పేర్కొన్నారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. పోటీల్లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనవచ్చనని చెప్పారు. ఒక్కొక్క పాఠశాల, కళాశాల నుంచి 5 జట్లకు అవకాశం ఉంటుందన్నారు. ‘నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం, మాదకద్రవ్యాల వల్ల నష్టం’ అనే అంశంపై క్విజ్ పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్విజ్ తెలుగు, ఆంగ్లం భాషలో ఉంటుందని, క్విజ్ రెండు దశలలో ఉంటుందని పేర్కొన్నారు. పోటీల్లో గెలిచే విజేతలకు డిజిటల్ ట్యాబ్‌లు, డిజిటల్ గడియారాలు, పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలను బహుమతులుగా అందిస్తామన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు నిజామాబాద్–99664 40700, కామారెడ్డి–93946 80680 నంబర్లను సంప్రదించాలన్నారు. జనవరి 2వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.

జోగినుల సమస్యలపై పోరాటం

నిజామాబాద్ సిటీ: జోగినిల సమస్యలపై పోరాటం చేస్తామని బీఎల్‌పీ నాయకులు సబ్బని లత, వెంకట్ అన్నారు. శనివారం నగరంలోని పాత కలెక్టరేట్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో జోగిని వ్యవస్థ పూర్తిస్థాయిలో అంతరించలేదని, ఈ దురాచారం బారినపడ్డవారికి ప్రభుత్వ సహకారం అందలేదని వీరికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో వర్ని రాజయ్య, రాజేందర్, కిరణ్, సాయిలు, గంగామణి, సాయమ్మ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి ఎన్నికలు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి పదవికి ఆదివారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రధాన ఎన్నిక అధికారి పి కిరణ్ కుమార్ గౌడ్, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు ఎర్రం విఘ్నేశ్, బంటు వసంత్, ఉదయ్‌కృష్ణ, దోన్‌పాల్ సురేశ్ శనివారం తెలిపారు. ఆఫీసర్స్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశం ముగిసిన అనంతరం సాయంత్రం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు కార్యదర్శి పదవికి పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్లను లెక్కించి ఫలితం ప్రకటిస్తామని తెలిపారు. క్లబ్ అధ్యక్షుడిగా కలెక్టర్, ఉపాధ్యక్షులుగా అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ క్లబ్ బైలా ప్రకారం కొనసాగనున్న విషయం విధితమే. మరో ఉపాధ్యక్ష పదవికి క్లబ్ సీనియర్ సభ్యుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, సంయుక్త కార్యదర్శిగా డాకం సాయిలు, కోశాధికారిగా కె శరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

సిరికొండ: మండలంలోని గడ్కోల్, కొండూర్, తాళ్లరామడుగు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో మనోహర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయా చోట్ల లాగిన్‌లో కొన్ని ఇండ్లను సర్వే చేశారు. సర్వేలో తప్పులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. సర్వే గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

బాపూజీ వచనాలయంలో అవినీతి జరగలేదు



సమావేశంలో మాట్లాడుతున్న భక్తవాత్సల్యం

నిజామాబాద్‌అర్బన్: బాపూజీ వచనాలయంలో ఎలాంటి అవినీతి జరగలేదని చైర్మన్ భక్తవాత్సల్యం అన్నారు. వచనాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర కలిగిన బాపూజీ వచనాలయాన్ని అభివృద్ధి చేసే క్రమంలో కొంతమంది అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాను అవినీతికి పాల్పడినట్టు ఆధారాలతో సహా నిరూపిస్తే తక్షణమే రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. మేము బాధ్యతలు తీసుకున్న సమయంలో రూ. 8 లక్షలు అందుబాటులో ఉన్నాయని ఇవి ఏమాత్రం సరిపోవని వ్యాపార సముదాలకు సంబంధించి అద్దెను పెంచి వచనాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే మూత్రశాలలు నిర్మించడం, విద్యార్థుల భోజన వసతి కోసం ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు మీసాల సుధాకర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

నిధుల వివరాలు చెప్పడం లేదు

బాపూజీ వచనాలయానికి సంబంధించి పాలకవర్గం నిధుల వివరాలను సక్రమంగా చెప్పడం లేదని బాపూజీ వచనాలయం పోరాట సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ ప్రశ్నించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలకవర్గం నిర్వహించిన వివరాలు సక్రమంగా లేవన్నారు. ఎన్నికల రుసుం ఎవరిని అడిగి పెంచారని, ఎన్నికలకు సంబంధించిన నిబంధనలను ఎలా మారుస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా షబ్బీర్‌అలీ ఇచ్చిన రూ. 25 లక్షల నిధులు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక



ప్రజావేదికలో వివరాలు తెలుసుకుంటున్న డీఆర్డీవో సాయాగౌడ్

డిచ్‌పల్లి: మండలంలో గతేడాది ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 15వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజావేదికను నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావేదికలో డీఆర్డీవో సాయాగౌడ్, జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ హాజరయ్యారు. వారం రోజులుగా మండలంలోని 34 జీపీల పరిధిలో ఉపాధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను డీఆర్‌పీలు సభలో చదివి విన్పించారు. మండలంలో మొత్తం ఏడాదిలో 339 పనులకు రూ.4కోట్ల25లక్షల89వేల477లు పని జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఉపాధి కూలీలకు రూ.4కోట్ల9లక్షల96వేల216లు చెల్లింపులు జరుగగా, రూ.15లక్షల96 వేలు మెటిరీయల్ పేమెంట్ జరిగిందని వివరించారు. ఉపాధి కూలీలు తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఎంపీసీఐ లో నమోదు చేయించుకోలేక పోవడంతో కొందరి డబ్బులు రాలేకపోయాయని తెలిపారు. చెరువులో పూడిక తీత పనుల కొలతల్లో తేడాలు, ఎంబీ రికార్డు నమోదులో తేడాల వల్ల పలువురు కూలీలకు డబ్బులు తక్కువ వచ్చాయని డీఆర్‌పీలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీలు సురేందర్ బాబు, భగవత్, ఈజీఎస్ ఏపీవో మంజుల, డీపీఎం అశోక్, ఈసీ సుధాకర్‌గౌడ్, టీఏలు ఉమేశ్, పరమేశ్, సాయికుమార్, అరుంధతి, ఎఫ్‌ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఇంద్రాణి పాఠశాలలో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. ఆయా అంశాలపై విద్యార్థులు ప్రదర్శనలు చేపట్టారు. విద్యార్థుల మేధో శక్తికి ఈ ప్రదర్శనలు నిదర్శనమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

అలరించిన ఫ్రెషర్స్ పార్టీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలో నిశిత కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమలు అలరించాయి. కళాశాల చైర్మన్ నిఖిల్ వినయ్‌కుమార్, కో–ఆర్డినేటర్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సన్‌రైజ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆర్యనగర్‌లోని అభయ వీర హనుమాన్ మందిక కమిటీ, ఆర్యనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సభ్యులు కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,300	వెండి(కిలో)	93,500
22 క్యారెట్స్	73,800	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్క్స్ (తెలుగు)-10.40,1.30
	శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.30
	పుష్ప-2(తెలుగు)-7.00
	బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్-2	బేబీజాన్(హిందీ)-1.00
	పుష్ప-2(తెలుగు)-4.00
	యుఐ(తెలుగు)-7.40
	మార్క్స్(తెలుగు)-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.30
	పుష్ప-2(తెలుగు)-1.20,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.10,3.15
	మార్క్స్(తెలుగు)-7.20
	ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.30 బరోజ్-3డీ -4.10
	పుష్ప-2 (హిందీ)-10.20
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-11.00,10.40
	పుష్ప-2(హిందీ)-2.30,6.35
స్క్రీన్ -4	మార్క్స్(తెలుగు)-10.30,10.50
	డ్రింకర్ సాయి(తెలుగు)-1.25
	శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.35
	బేబీజాన్(హిందీ)-7.20
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15
	విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మార్క్స్(తెలుగు)
విజయ్	పుష్ప-2 (తెలుగు)